సాక్షి కృష్ణాజిల్లా

శనివారం : 27 : జనవరి : 2024




దుర్గమ్మ సేవలో..

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏ.వి. శేషసాయి శుక్రవారం దర్శించుకున్నారు.



'హై టీ' అదిరే

చిలకలపూడి(మచిలీపట్నం): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ బంగ్లాలో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ పి. రాజాబాబు హై టీ ఆతిథ్యాన్ని ఇచ్చారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం శుక్రవారం 520.20 అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

జాతీయ చిహ్నం సమానత్వానికి ప్రతీక



చిలకలపూడి(మచిలీపట్నం): భారత జాతీయ చిహ్నం ధైర్యం, శక్తి, విశ్వాసం, నమ్మకం, నీతి, ధర్మం, సమానత్వంలకు ప్రతీక అని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని త్రికోణ కూడలి వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన భారత ప్రభుత్వ జాతీయ చిహ్నాన్ని కలెక్టర్ పి. రాజాబాబు, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మతో కలిసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ సుందరీకరణలో భాగంగా కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పరిచేందుకు సుందరీకరిస్తున్నామన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున ఈ చిహ్నాన్ని ఆవిష్కరించటం తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. 1950 జనవరి 26వ తేదీన సార్‌నాథ్‌లోని అశోకుని ధర్మస్తూపం నుంచి దీనిని స్వీకరించారని ఈ చిహ్నంలో నాలుగు సింహాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో పెద్ది రోజా, ఆర్డీవో ఎం. వాణి, కలెక్టరేట్ ఏవో ఏఎస్ఎన్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సన్నిధిలో జరుగుతున్న నిత్యాన్నదానానికి హైదరాబాద్‌కు చెందిన బి. వివేకానంద్ కుటుంబం రూ. 1,00,116 విరాళాన్ని అందజేసింది. అనంతరం దాతలకు అమ్మవారి దర్శనం చేయించారు. వేద పండితుల ఆశీర్వచనం ఇవ్వగా.. ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు.

32 మంది ఎంపీడీవోలు బదిలీ

చిలకలపూడి(మచిలీపట్నం): త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సొంత జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన 32 మంది ఎంపీడీవోలను బదిలీ చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిని గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు కేటాయిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయా ఎంపీడీవోలను కేటాయించిన జిల్లాల వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లాకు కేటాయించిన వారిలో డి. సుబ్బారావు, సీహెచ్ విఠల్‌పాల్, సునీతశర్మ, జీఎస్‌వీ శేషగిరిరావు, కేఎస్ రవికాంత్, కె. జ్యోతి, పి. అనూరాధ, బీవీ రామకృష్ణనాయక్, బీఎన్ లక్ష్మీకుమారి, బీవై విష్ణుప్రసాద్, సీహెచ్ చిన్నారావు, బి. భార్గవి, పి. శంకరరావు ఉన్నారు. కె. దుర్గాప్రసాద్, టీకేవీ రమణ, జి. రాణి, వీఏ విజయకుమార్, జి. అరుంధతీదేవి, ఎస్. వెంకటరమణ, జె. విమాదేవి, కె. శిల్ప, పి. మల్లేశ్వరి ఉన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాకు కేటాయించిన వారిలో వై. రామకృష్ణ, టి. స్వర్ణలత, పి. శ్రీనివాసరావు, జె. స్వర్ణభారతి, కె. జోగేశ్వరరావు, సీహెచ్ చిన రత్నాలు, పి. అనూహ్య, ఏవీ రమణ, పి. అనూష, జి. సుధాప్రవీణ్ ఉన్నారు.

పార్టీలకతీతంగా తిరుపతమ్మ రంగుల ఉత్సవం



పెనుగంచిప్రోలు: తిరుపతమ్మవారి రంగుల మహోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 1న విగ్రహాలు తీసుకెళ్లే ఎడ్ల బండ్లకు ఎటువంటి పార్టీ జెండాలు కానీ, బొమ్మలు కానీ పెట్టవద్దని జగ్గయ్యపేట సీఐ జానకీరామ్ సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివిధ పార్టీల నాయకులు, ఎడ్లబండ్లు కట్టే వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా అమ్మవారి రంగుల మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. బండ్ల యజమానులు సమయపాలన పాటించాలన్నారు. దేవస్థానం, పోలీస్‌శాఖ వారు సూచించిన సమయానికి బండ్లను రంగుల మండపం వద్దకు తీసుకురావాలన్నారు. పార్టీలకతీతంగా అమ్మవారి ఉత్సవాలను నూతన పంథాలో నిర్వహిద్దామని పలు పార్టీల నాయకులు సైతం సూచించారు. ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఎస్ఐ సీహెచ్‌కే దుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

సగర్వంగా.. అభివృద్ధి అజెండా

ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

- బందరు పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్ రాజాబాబు
- కృష్ణా జిల్లాలో సంక్షేమం, అభివృద్ధిపై ప్రసంగం
- హాజరైన ఎమ్మెల్యే పేర్ని నాని, అధికారులు
- ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు



త్రివర్ణ రెపరెపలు.. జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ జాషువా, జేసీ గీతాంజలి శర్మ తదితరులు

సాక్షి, మచిలీపట్నం: ఆంగ్లేయుల నుంచి దేశాన్ని కాపాడుకునేందుకు ఎందరో మహానుభావులు ప్రాణాలర్పించారని, వారి ఆశయ సాధన కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగమన్నారు. ఈ రాజ్యాంగం వల్లే ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి వీలు కల్గుతోందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని, హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కృష్ణా జిల్లాకు ఎంతో ఘన కీర్తి ఉందని, స్వాతంత్ర్యం కోసం అయ్యదేవర కాళేశ్వరరావు, త్రిపురనేని రామస్వామిచౌదరి, డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య, రఘుపతి వెంకటరత్నం నాయుడు, తోట నరసయ్య నాయుడుల పోరు, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, కృష్ణాపత్రిక ముట్నూరి కృష్ణారావు, ఆంధ్రపత్రిక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు జిల్లా వాసులేనని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.

అన్నదాతలకు అండాదండ..

రైతన్నల సంక్షేమం కోసం పెట్టుబడిగా రైతు భరోసా, పీఎం కిసాన్ పథకంతో నాలుగున్నరేళ్లలో 1.50లక్షల రైతులకు రూ.1,006కోట్లు అందించామని కలెక్టర్ అన్నారు. ఈ ఏడాది రూ.4,344.8కోట్ల పంట రుణాలు, రూ.2,513.44 కోట్ల వ్యవసాయ కాలపరిమితి రుణాలు అందించినట్లు కలెక్టర్ చెప్పారు.



ప్రసంగిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన 1.65లక్షల రైతులకు నాలుగున్నరేళ్లలో రూ.126కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ, 67వేల మందికి రూ.121.5 కోట్ల ఉచిత పంటల బీమా, 1.26లక్షల మందికి రూ.24కోట్లతో సున్నా వడ్డీ రుణాలు, యంత్ర సేవతో రూ.15కోట్ల సబ్సిడీపై 244ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు, 37,140 రైతుల నుంచి రూ.728 కోట్లతో 3.32లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు.

- నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కింద రూ.1760.83 కోట్లతో 97,824 పక్కా గృహాలు మంజూరు చేయగా 94,422 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, 25,186 ఇళ్లు పూర్తయినట్లు తెలిపారు. 699 జగనన్న కాలనీ లేఅవుట్లలో రూ.810.16 కోట్లతో పనులు జరుగుతుండగా రూ.1078.42 కోట్లతో 13,712 టిడ్కో ఇళ్లు నిర్మించామన్నారు.
- అమ్మఒడి కింద నాలుగున్నరేళ్లుగా రూ.2,105.90కోట్లు తల్లుల ఖాతాల్లో జమ చేశామని, 24,336మందికి ట్యాబులు, జగనన్న విద్యాదీవెనతో 40వేల మంది రూ.383 కోట్లు, జగనన్న వసతి దీవెనతో 39వేల మందికి రూ.136 కోట్లు, విదేశీ విద్యా దీవెనతో 44 మందికి రూ.7.69 కోట్లు జమ చేయగా మనబడి నాడు–నేడు కింద రూ.306కోట్లతో 1,028 పాఠశాలల్లో వసతుల కల్పించామన్నారు.

సంక్షేమ కాంతులు..

పింఛన్ కానుక కింద 2,45,783మందికి నాలుగున్నరేళ్లలో రూ.3,135కోట్లు, చేయూతతో లక్ష మందికి రూ.562కోట్లు, ఆసరాతో 31,336పొదుపు సంఘాల 3.07లక్షల మందికి రూ.1,039కోట్లు, జగనన్న తోడుతో 17,716మందికి రూ.19కోట్లు, జగనన్న చేదోడు, కాపునేస్తం, ఈబీసీ నేస్తం కింద 1.53 లక్షల మందికి 209.77 కోట్లు, వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతో ఫాతో 1,290 జంటలకు రూ.10.18కోట్లు, నేతన్న నేస్తంతో 4478 మందికి రూ.51కోట్లు, మత్స్యకార భరోసాతో 50,141 మందికి రూ.38.11 కోట్లు, వాహనమిత్రతో 21వేల మందికి రూ.105.21 కోట్లు, 5.36 లక్షల మందికి 1059 చౌకదుకాణాలతో 7,433, మెట్రిక్ టన్నుల ఉచిత బియ్యం, 22,721 కొత్తగా బియ్యం కార్డులను మంజూరు చేశామని కలెక్టర్ వివరించారు.



బందరు మునిసిపల్ పాఠశాల విద్యార్థుల నృత్యం

- ఆరోగ్య సురక్షతో గత, ఈ ఏడాది 462 వైద్య శిబిరాలతో 2.77లక్షల మందికి వైద్య సేవలు, ఆరోగ్యశ్రీలో 78,693 మందికి వైద్యం, రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మించి 150 మందికి అడ్మిషన్లు ఇచ్చామని, ఉపాధి హామీ పథకం కింద 66.15లక్షల పని దినాలు కల్పించి, రూ.167.80 కోట్ల వేతనాలు చెల్లించామన్నారు.
- మచిలీపట్నం పోర్టు రూ.11,464కోట్లతో 116 మిలియన్ టన్నుల కార్గో రవాణా సామర్థ్యంతో 16 బెర్త్‌లు నిర్మిస్తున్నామని, షిషింగ్ హార్బర్ ఆధునికీకరణ కోసం రూ.421 కోట్లతో పనులు జరుగుతున్నాయని, ఏటిమొగ–ఎదురుమొండి ద్వీపం వద్ద కృష్ణా నదిపై రూ.109 కోట్లతో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం, గుడివాడలో రూ.320 కోట్లతో ఆర్వోబీ నిర్మిస్తున్నట్లు చెప్పారు.

ఈ వేడుకలో ఎస్పీ పి. జాషువా, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), ఏఎస్పీ శ్రీహరిబాబు, పరేడ్ కమాండర్ పి. కృష్ణంరాజు, డీఆర్వో పెద్ది రోజా, ఆర్డీఓ ఎం. వాణి, పర్మినెంట్ లోక్ అదాలత్ చైర్మన్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ టాప్



ప్రథమ బహుమతి సాధించిన పాఠశాల విద్య, సమగ్రశిక్ష శకటం

విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అలరించాయి. వివిధ పాఠశాలల చిన్నారులు దేశభక్తి గీతాలకు చేసిన నృత్యం ఉన్నతాధికారులతో పాటు విద్యార్థులు, ప్రజలను ఉత్తేజపరిచాయి. అంతకు ముందు నిర్వహించిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శనలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, డ్వామా (ఉపాధి హామీ), గృహ నిర్మాణం శాఖ, పాఠశాల విద్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ అండ్ లాండ్ సర్వే శాఖ, పౌర సరఫరాల శాఖలు తమ శాఖల ద్వారా అందిస్తున్న సేవలతో శకటాలు ప్రదర్శించారు. ఇందులో పాఠశాల విద్య శాఖకు మొదటి స్థానంలో, స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు రెండు, రెవెన్యూ శాఖ మూడో స్థానంలో నిలిచాయి.

మహానుభావుల త్యాగనిరతికి ప్రతీక

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక



కోర్టు ఆవరణలో జెండా వందనం చేస్తున్న ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

చిలకలపూడి(మచిలీపట్నం): ఎందరో మహానుభావుల త్యాగనిరతితోనే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు, న్యాయమూర్తులు ఎ. నరసింహమూర్తి, కేవీ రామకృష్ణయ్య, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

- కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జేసీ గీతాంజలిశర్మ జాతీయజెండాను ఎగురవేశారు. అనంతరం ప్రాంగణంలోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. డీఆర్వో పెద్ది రోజా, కలెక్టరేట్ ఏవో ఏఎస్ఎన్ రాధిక, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.
- రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని జెడ్పీ ఆవరణలో సీఈవో వి. జ్యోతిబసు జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామంటే మహనీయుడు బీఆర్ అంబేడ్కర్ ప్రసాదించిన రాజ్యాంగమే కారణమన్నారు.
- కేడీసీసీ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా విరివిగా రుణాలలిస్తూ ఆర్థిక తోడ్పాటునందిస్తున్నామన్నారు. బ్యాంక్ సీఈవో శ్యామ్ మనోహర్, జనరల్ మేనేజర్ బీఎల్ చంద్రశేఖర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



అదరహో.. డ్యాన్స్ చేస్తున్న ఓ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు



గౌరవ వందనం.. పోలీసుల పరేడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ జాషువా



పరేడ్.. మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న సాయుధ దళాలు

వారసత్వ నిలయంగా ఆంధ్రప్రదేశ్

- రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా
- విజయవాడ బాపూ మ్యూజియంలో లేజర్ షో ప్రారంభం



లేజర్ షో, సౌండ్ అండ్ లైట్ షోలకు సంబంధించిన శిలాఫలకాన్ని, ఆవిష్కరిస్తున్న మంత్రి రోజా, పక్కన ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, కమిషనర్ వాణీమోహన్ తదితరులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): దేశంలోనే గొప్ప వారసత్వ నిలయంగా ఆంధ్రప్రదేశ్ విరాజిల్లుతోందని, అందుకు విజయవాడలోని బాపూ మ్యూజియమే నిదర్శనమని పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడలు, పురావస్తు ప్రదర్శన శాఖల శాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. బందరురోడ్డులోని బాపూ మ్యూజియంలో రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య గ్యాలరీ (విక్టోరియా హాల్), లేజర్ షో, సౌండ్ అండ్ లైట్ షోను శుక్రవారం ఆమె ప్రారంభించారు.

బాపూ మ్యూజియానికి రావాల్సిందే..

మంత్రి రోజా మాట్లాడుతూ చరిత్ర గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే కచ్చితంగా బాపూ మ్యూజియానికి రావాలన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తోన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. అత్యంత ప్రసిద్ధి చెందిన, పురాతనమైన బాపూ మ్యూజియాన్ని జగనన్న ప్రభుత్వంలోనే అభివృద్ధి చేశామన్నారు. విజయవాడలో అంబేడ్కర్ భారీ విగ్రహం, బాపూ మ్యూజియం, భవానీ ఐల్యాండ్ వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేశామన్నారు.

విజయవాడ కేంద్రం..

ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ చారిత్రక వారసత్వ సంపదకు విజయవాడ కేంద్రమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పరిపాలనలో పర్యాటకం మరింత అభివృద్ధి చెందుతోందన్నారు. బాపు మ్యూజియంలో ప్రాక్, చారిత్రక గ్యాలరీ, బుద్ధ జైన్ గ్యాలరీ, హిందూ శిల్పకళా గ్యాలరీ, ఆయుధాలు కవచాలు గ్యాలరీని రోజా పరిశీలించారు. అనంతరం మహాత్మాగాంధీ, పింగళి వెంకయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు దేవులపల్లి అమర్, రాష్ట్ర ప్రదర్శనశాల శాఖ కమిషనర్ వాణి మోహన్, డెప్యూటీ డైరెక్టర్లు రామసుబ్బారెడ్డి, పి.సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్. వెంకట్రావు, కె. నరసింహ నాయుడు పాల్గొన్నారు.





విజయవాడ బాపూ మ్యూజియంలోని లేజర్ షో దృశ్యాలు

సమసమాజ స్థాపనే సీఎం జగన్ లక్ష్యం

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పేర్ని నాని



తాడంకిలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు పేర్ని నాని, కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు. మంచి జరిగితే రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ మాటలు నమ్మి మోసపోవద్దని, సీఎం జగన్‌కు అండగా నిలవాలని సూచించారు. తాడంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌లను ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, జెడ్పీటీసీ యేనుగ వెంకట రమణకుమారి, సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మితో కలిసి ప్రారంభించారు. శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభలో పేర్ని నాని మాట్లాడుతూ పామర్రు ప్రాంతంలో వరి ఎక్కువగా సాగుచేశారని, తుపాను వల్ల రంగుమారిన, నూక వచ్చిన ధాన్యం కొనుగోలు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, ఆందోళన చెందవద్దని సూచించారు.

గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం

గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. తాడంకి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమానికి రూ.22.93 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, పీఆర్ డీఈ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి గణేష్, గంజాల సీతారామయ్య, రెడ్డిక, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్లు కంభపు రాంబాబు, శొంఠి వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు బొర్రా చినబాబు, ఎంపీటీసీ మేరుగ లక్ష్మి, సర్పంచ్ జంపాన వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా కమిషనర్ల బదిలీలు

పటమట(విజయవాడతూర్పు): కృష్ణా జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వర్తిస్తున్న పలువురు అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గుడివాడ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావును ముమ్మిడివరానికి బదిలీ చేయగా.. రాజాంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న డీటీవీ కృష్ణారావు ఇక్కడికు వచ్చారు.

- వైఎస్సార్ తాడిగడప మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎం. ప్రకాశరావును మంగళగిరి అడిషనల్ కమిషనర్‌గా బదిలీ చేయగా.. ఒంగోలు మునిసిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం. వెంకటేశ్వరరావును వైఎస్సార్ తాడిగడపకు కమిషనర్‌గా బదిలీ చేశారు.
- వైఎస్సార్ తాడిగడప మునిసిపాలిటీలో అసిస్టెంట్ కమిషనర్‌గా పోస్టు ఖాళీ ఉండగా దాన్ని భర్తీ చేస్తూ అడల్ట్ ఎడ్యుకేషన్ నుంచి జి. మల్లిఖార్జునరావును అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు.
- మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి.చంద్రయ్యను ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్‌కు కమిషనర్‌గా బదిలీ చేయగా అక్కడ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న సీహెచ్‌వీవీ బాపిరాజును మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. మచిలీపట్నం అసిస్టెంట్ కమిషనర్ జ్యోతిలక్ష్మిని కడప మున్సిపల్ కార్పొరేషన్‌ను డెప్యూటీ కమిషనర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



గణతంత్ర వేడుకల్లో భాగంగా కృష్ణా జిల్లా మచిలీపట్నం పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో డీఈవో తాహేరా సుల్తానాకు ఉత్తమ పురస్కారం అందిస్తున్న కలెక్టర్ పి. రాజాబాబు, చిత్రంలో జేసీ గీతాంజలి శర్మ, ఎస్పీ జాషువా.



గుడివాడ ఆర్డీవో పి. పద్మావతి | బందరు ఆర్డీవో ఎం.వాణి | ఎంయుడీఏ వీసీ కె.రాజ్యలక్ష్మీ | ఉయ్యూరు ఆర్డీవో దాసి రాజు | ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ ఎం.భాస్కరరావు | జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఎన్.పద్మావతి | సాంఘిక సంక్షేమశాఖ డీడీ షేక్ షాహిద్‌బాబు | జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ టీఎస్ జయవర్ధన్ | జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వి పార్వతి | జిల్లాసహకార శాఖాధికారి వీవీ ఫణికుమార్ | వికలాంగుల సంక్షేమశాఖ ఏడీ బి.కామరాజు

డీఆర్డీఏ పీడీ పీఎస్ఆర్ ప్రసాద్ | డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ | జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి డి.ఏసురత్నం | చేనేత, జౌళిశాఖ ఏడీ కె .అప్పారావు | జిల్లా ఉద్యానశాఖ అధికారి జె.జ్యోతి | మార్కెటింగ్ ఏడీ ఎల్.నిత్యానందం | డీఎంఅండ్‌హెచ్‌వో జి.గీతాబాయి | మైన్స్ అండ్ జియాలజీ ఏడీ ఎ.ప్రతాప్‌రెడ్డి | మచిలీపట్నం మునిసిపల్ కమిషనర్ జి.చంద్రయ్య | ఉయ్యూరు మునిసిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వరరావు | జెడ్పీ సీఈవో వి.జ్యోతిబసు



ఆర్‌అండ్‌బీ ఈఈ ఎ.శ్రీనివాస్ | ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ డి.వెంకటరమణ | సర్వేశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ టి.వెంకటేశ్వరరావు | జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి ఎం.ఫణిదూర్జటి | ఐసీడీఎస్ పీడీ ఎస్.సువర్ణ | డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ చీఫ్ కోచ్ కె.రుహాస్పీ లక్ష్మి | తాడిగడప మునిసిపల్ కమిషనర్ ప్రకాశరావు | విజిటింగ్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు | కలెక్టరేట్ సూపరిం టెండెంట్ టీవీ సతీష్ | ఎన్నికల విభాగం డీటీ ఎంవీ శ్యామ్‌నాథ్ | ఎన్నికల విభాగం డీటీ వైఎన్ లక్ష్మీనారాయణ | ఎ-సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ విజయదుర్గ | ఈ-ఆఫీస్ అసిస్టెంట్ ఎండీ జిలానీ | డీఆర్వో కార్యాలయ ఆఫీస్ సబార్డినేట్ జి.లక్ష్మణరావు

దేటా ఎంట్రీ ఆపరేటర్ వీవీఎస్ ప్రవీణ్ | గుడివాడ ఏవో డి.శ్రీనునాయక్ | గుడివాడ ఆర్డీవో డీటీ బి.రజనీకాంత్ | కోడూరు తహసీల్దార్ ఎస్‌కె లతీఫ్‌పాషా | బందరు సీనియర్ అసిస్టెంట్ త్రినాథ్ | బందరు ఆఫీస్ సబార్డినేట్ జె.సులేమాన్ | బందరు ఆర్డీవో సబార్డినేట్ సంజీవరావు | ఉయ్యూరు ఆర్డీవో డీటీ వి.కృష్ణభవాని | డీఎస్‌వో సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు | డీఎస్‌వో సబార్డినేట్ ఎస్.రాము | ఎంయుడీఏ దేటా ఎంట్రీ ఆపరేటర్ శ్యాంబాబు | కలెక్టర్ బంగ్లా ఆఫీస్ సబార్డినేట్ సుబ్రహ్మణ్యం | డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే జి.రంగారావు | జెడ్పీ సీనియర్ అసిస్టెంట్ ఈ హారతినిర్మల్

ప్రతిభకు పురస్కారం

చిలకలపూడి(మచిలీపట్నం): గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖల్లో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ పి. రాజాబాబు, ఎస్పీ జాషువా, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ చేతుల మీదుగా పురస్కారాలు అందించారు. జిల్లావ్యాప్తంగా 506 మందికి ఈ పురస్కారాలను అందజేశారు.



జెడ్పీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కె.సునీత | జెడ్పీ కార్యాలయ అసిస్టెంట్ పి.రమేష్‌బాబు | డ్వామా ఏవో ఎ.నాగమహేశ్వరరావు | డీఆర్డీఏ ప్రాజెక్ట్ మేనేజర్ డీటీ సుందరరావు | ఏపీఆర్‌వో ఎస్.శ్రీనివాసరావు | ఐఅండ్‌పీఆర్ టైపిస్ట్ జి.గీతాస్వరూప | ఐఅండ్‌పీఆర్ పబ్లిసిటీ అసిస్టెంట్ బి.బాలాజీ | డీఆర్డీఏ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ సతీష్‌కుమార్ | డీపీవో జూనియర్ అసిస్టెంట్ ఎం.కరిష్మా | వ్యవసాయశాఖ అధికారి జి.గీతాదేవి | డీఈవో సీనియర్ అసిస్టెంట్ ఎం.రాంప్రసాద్ | డీఈవో సీనియర్ అసిస్టెంట్ ఎండీ అబ్దుల్ గఫూర్ | సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ విజయకుమార్ | సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి.రాము

మునిసిపల్ ఏఈ వెంకటసాయిప్రసాద్ | గ్రేడ్-3 ఎకౌంటెంట్ బి.వరహాలస్వామి | డెప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఆనందకుమార్ | పంచాయతీరాజ్ ఈఈ ఏవీఎస్ శ్రీనివాస్ | ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ అటెండర్ ఎన్‌టీ నాగరాజు | ఎస్పీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ ఎన్.బాబూరావు | బీసీ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్ దిలీప్ | మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత

కలెక్టర్ రాజాబాబు చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఏఆర్ అడిషనల్ ఎస్పీ ప్రసాద్

కె.ఏసుబాబు సీఐ | కె.ఇంద్ర శ్రీనివాసరావు సీఐ | ఎం.కిషోర్‌బాబు సీఐ | వి.శుభకర్ సీఐ

సీహెచ్ నాగప్రసాద్ సీఐ | పి.కనకారావు సీఐ | వి.శ్రీనివాసరావు సీఐ | టీవీవీ రావు సీఐ | కె.చంద్రశేఖర్ ఆర్ఐ ఏఆర్ | కె.శ్రీనివాసరావు ఆర్ఐ ఏఆర్ | సీహెచ్ పద్మ ఎస్ఐ | ఎ.ఫైడిబాబు ఎస్ఐ | కె.చాణక్య ఎస్ఐ | వి.రవిచంద్రకుమార్ ఎస్ఐ | వి.శేషుకుమార్ | ఎమ్.ఎల్.ఎన్ మూర్తి ఎస్ఐ | పి.గౌతమ్‌కుమార్ ఎస్ఐ | పి.విశ్వనాథ్ ఎస్ఐ

జి.సత్యనారాయణ | వై వీవీ సత్యనారాయణ ఎస్ఐ | ఎం.సుబ్రహ్మణ్యం ఎస్ఐ | జి.వాసు ఎస్ఐ | కె.ఉషారాణి ఎస్ఐ | ఎస్‌కే ఫిరోజ్ ఎస్ఐ | టి.సూర్యశ్రీనివాస్, ఎస్ఐ | ఎల్.రాజబాబు ఎస్ఐ ఏఆర్ | టి.పూర్ణమాధురి ఎస్ఐ | వి.వెంకటేష్ ఎస్ఐ | ఎంపీ రామ్మోహనరావు ఎస్ఐ | ఎల్ఆర్ మోహనరావు ఎస్ఐ | ఎ.వెంకటేశ్వరరావు | ఎంఎ రెహమాన్ ఎస్ఐ

ఎం.రాంబాబు ఏఎస్సై | ఆర్ఎస్ రంగనాథరావు ఏఎస్సై | డి.కోటేశ్వరరావు సీఎస్ | ఎండీ హబీబ్‌బాషా సీఐ | ఏకేవీ మెహర్‌బాబు హెచ్‌సీ | ఎ.విద్యాసాగర్, జూనియర్ అసిస్టెంట్ | ఎ.మంగతాయారు పీసీ | ఎండీ కిషోర్ | టి.లక్ష్మీ కాంతమ్మ | పి.నాంచారయ్య | పి.మురళీమోహన్ | పీఎస్ఆర్ ప్రసాద్ | పి.నరసింహారావు | వి.రవికుమార్

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు రుణపడి ఉన్నాం

కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీధర్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు మనమంతా రుణపడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యదర్శి బి. శ్రీధర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలతోనే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. గణతంత్ర దినోత్సవం జరుపుకొంటున్నామంటే అందుకు ప్రధాన కారణం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని తెలిపారు. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, హక్కులు, బాధ్యతలతోనే ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ఎదిగామని పేర్కొన్నారు. వందేమాతరం గీతం స్ఫూర్తిని ప్రతి మదిలోనూ నింపుకుని నేలతల్లిని కాపాడుకునేందుకు సిద్ధం కావాలని కోరారు. ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన గాలి, నీరు, నేలను భవిష్యత్తరాలకు అందించడం అందరి బాధ్యత అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీపీసీబీ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ ఎన్ వి.భాస్కరరావు , జోనల్ అధికారి పి. మునిస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఏపీ పీసీబీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్

సాహిత్యంతో సమాజ చైతన్యం

విజయవాడ కల్చరల్: సమాజాన్ని చైతన్యపరిచే కవిత్వం రావాలని సీనియర్ ఐఏఎస్ అధికారి ఎండీ ఇంతియాజ్ తెలిపారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా జాషువా కళావేదిక, ప్రజాకవులు, గాయకులు ఆధ్వర్యంలో బందరురోడ్డు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం భారత రాజ్యాంగం లౌకిక విలువలు అంశంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంతియాజ్ మాట్లాడుతూ కవులకు మాత్రమే సమాజాన్ని చైతన్య పరిచేశక్తి ఉంటుందని చెప్పారు. పోలవరపు సాహితీపీఠం వ్యవస్థాపకులు గోళ్ళ నారాయణరావు మాట్లాడుతూ గురజాడ, కందుకూరి లాంటి కవులు సమాజాన్ని చైతన్య పరచడానికి సాహిత్యాన్ని ఆయుధంగా చేసుకున్నట్లు తెలిపారు. సాహితీవేత్తలు డాక్టర్ ప్రభాకర్, మందరపు హైమావతి, తులసీరావు, ఐవీ రావ్, ఓరా ప్రసాద్, లక్ష్మీ నరసయ్య ఆధునిక కవిత్వం సమాజం మీద ప్రభావం అంశంగా ప్రసంగించారు. కవులు కలిమిశ్రీ. శిఖా ఆకాష్, హైమవతి, పుష్పాదేవి, బోడి ఆంజనేయరాజు, తదితరులు మాట్లాడారు.